జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం 12 అక్టోబర్ 2026 | పేజీలు : 8



## కూసుమంచి బస్సు కష్టాలు తీర్చండి

మంత్రి పొంగులేటికి వినతి.

ప్రయాణికుల సమస్యలకు పరిష్కారం చూపండి

టీడబ్ల్యుయంఎఫ్ జిల్లా ఇన్‌చార్జి గుండా ఉపేందర్ రెడ్డి



6

యూనిట్‌కు రూ.15 చెల్లించినా విద్యుత్తు దొరకని పరిస్థితి

తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శతవిధాల కృషి

భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు ప్రణాళిక

కేంద్రాన్ని కలిసి తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ కోరతాం

కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## రైతులు రెండో పంట వేసి
# ఇబ్బంది పడొద్దు

ఎల్‌నినో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి





3

లక్ష్మీపురంలో చెలరేగిపోతున్న
## మట్టి మాఫియా

- తవ్వేస్తాం - దోచేస్తాం అన్న తీరు గా మట్టి దందా
- మట్టి మాఫియా ఆగడాలు - ధ్వంసం అవుతున్న రోడ్లు
- లక్ష్మీపురం గ్రామం నుండి జోరుగా మట్టి తోలకాలు
- కనుమరుగవుతున్న మట్టిగుట్టలు
- మట్టి మాఫియా పై అధికారులు మౌనం ఎందుకు.?
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న మైనింగ్ శాఖ
- పట్టించుకోని మండల అధికారులు





సత్తుపల్లి వస్తే నాకు పుట్టింటికి
## వచ్చినట్లు ఉంటాది

-మంత్రి తుమ్మల

కల్లూరు గూడెంలో మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

8



సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో
## 20 మంది సెక్యూరిటీ గార్డుల నియామకం

భూనిర్వాసితులకు 50 శాతం, ఇతర అర్హులకు 50 శాతం అవకాశాలు

ఈ నెల 13, 14 తేదీల్లో దరఖాస్తుల స్వీకరణ.. 17న శారీరక పరీక్షలు

6

# అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యత.

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## పాలేరు నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి





**పాలేరు ఆర్.సీ అక్టోబర్11 ప్రజా జ్యోతి**

ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇచ్చి పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన, ప్రారంభో త్సవం చేశారు. ఈ సందర్భంగా ఏదులాపురం మునిసిపాలిటీ 23 వ వార్డులో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గిరిజన భవనం, కూసుమంచి మండలం మంగళి తాండ గ్రామంలో మంగళితాండ నుండి దుబ్బబండ వరకు రూ. 163.14 లక్షల వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు, జుజ్జుల్ రావుపేట గ్రామంలో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న 100 కేఎల్ ఓహెచ్ఎస్ఆర్, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మంగళితాండ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 30 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి చెక్కుల పంపిణీ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాల లబ్ధి చేకూరుస్తూ, మెరుగైన పాలన అందిస్తున్నదని తెలిపారు. ఇందరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్నబియ్యం పంపిణీతో పాటు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ కల్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించమనే దుష్ప్రచారం నమ్మొద్దని, కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఎల్నినో కారణంగా దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాగునీరు, కరెంట్ సమస్య తీవ్రంగా ఎదురవుతుందని, ప్రమాదం అంచున ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కరంట్ ను యూనిట్ కి 15 రూపాయలు పెట్టి కొనాలన్నా, ఏ ప్లాట్ ఫామ్ లోనూ కరంట్ అందుబాటులో లేదన్నారు. రైతన్నలు మొదటి పంటను వేసి ఇబ్బంది పడకుండా, ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మొదటి పంటను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే, నీటి, కరెంట్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైతన్నలు రెండవ పంట వెయ్యొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఈఈ బుగ్గయ్య, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# రైతులు రెండో పంట వేసి ఇబ్బంది పడొద్దు

**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర జల వనరుల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఇప్పటికే రైతులు సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండో పంట వేసి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం కూసుమంచి మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఐటీడీఏ నిధులు రూ.1.63 కోట్లతోమంగలితండా--దుబ్బతండా మధ్య నిర్మించనున్న బీటీ రహదారి పనులకు, జుజ్జుల్ రావుపేటలో రూ.45 లక్షలతో చేపట్టనున్న ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. మంగలితండాలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అలాగే.. హటియాతండాలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ బదావత్ వీరన్న తండ్రి బాషూ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల శ్రీకార సభల్లో మంత్రి ప్రసంగించారు. రూ.15 పెట్టినా విద్యుత్తు దొరకడం లేదు.గతంలో యూనిట్ విద్యుత్తు రూ.7,



రూ.8కు లభించేదని, ప్రస్తుతం విద్యుత్తు కొరత తీవ్రంగా ఉందని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. యూనిట్‌కు రూ.15 చెల్లించి కొనుగోలు చేయాలన్నా దేశంలో విద్యుత్తు లభించని పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలు క్రమంగా పడిపోతున్న నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఇప్పటి నుంచే పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**రెండో పంట సాగు వద్దు.**

ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రైతులు రెండో పంట సాగు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రెండో పంట వేసి, నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని, ప్రభుత్వ సూచనలను పాటించాలని కోరారు.

**కేంద్రాన్ని కలిసి ప్రత్యేక ప్యాకేజీ కోరతాం**

ఎల్‌నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ బృందం ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి అధిక ఆర్థిక సహాయం అందించేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని అభ్యర్థించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ దివాకర.టీఎస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. హాఫీజుద్దీన్, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ నాయక్, ఎడవెల్లి ముత్తయ్య, జూకూరి గోపాలరావు, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి లో లాభాల వాటాను ప్రకటించాలని సీఐటీయూ ఆందోళన

### పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల



**సత్తుపల్లి అక్టోబర్11(ప్రజా జ్యోతి)** సింగరేణిలో రివ్యూ సమావేశం జరిగినప్పటికీ,లాభాల వాటాలు యాజమాన్యం నేటికి ప్రకటించక పోవడానికి ఆగ్రహం వ్యక్తం చేసిన సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆదివారం ఉదయం జెవిఆర్ ప్రాజెక్ట్ కార్యాలయం ఓపెన్ కాస్ట్ వీధిలో ప్లకార్డులు చేత బూని, దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ నిరసన తెలిపారు.అనంతరం సత్తుపల్లి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు గాదె సపంత్,ముత్యాల కార్తీక్ ల అధ్యక్షతన జరిగిన నిరసన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, లాభాల వాటాలు యాజమాన్యం ప్రకటించకుండా చేస్తున్న తత్సారాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహించే పోరాటాలలో సంఘాలకతీతంగా కార్మికులు తరలి రావాలని, అప్పుడే అందరికి న్యాయం జరుగుతుందని సూచించారు. బతుకమ్మ పండుగ సంబరాలు ఆరంభం అయ్యాయని మరి కార్మికులెప్పుడు లాభాల వాటాల సంబరాలు అని యాజమాన్యాన్ని విఠల్ ప్రశ్నించారు.చీటికీ మాటికి పాలాభిషేకాలు చేసే నాయుకులెక్కడ ఉన్నారో నిద్ర లేవాలని, నిజంగా కార్మికులపై చిత్త శుద్ధి ఉంటే యాజమాన్యానికి మోకరిల్లకుండా ప్రశ్నించాలని ఎద్దేవా చేశారు.కార్మికుల చెమట చుక్కల శ్రమతో లాభాలు ఆర్జిస్తూ కార్మికులకిచ్చే లాభాల వాటా విషయంలో మౌనం పై అనుమానం వ్యక్తం చేశారు.అంతే కాకుండా 12 వ వేజ్ బోర్డు కమిటీ కానరావడం లేదని,సొంతింటి కల కలగానే ఉందని, సంస్థ బకాయిల చెల్లింపులో ఆలస్యమేమని, మారుపేర్ల పరిష్కారానికి చొరవ లేదని, ఇన్ వాలిడేషన్ పెంపుదల ఊసే లేదని విఠల్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షురాలు మాచర్ల స్ఫూర్తి, గిద్దయ్య,ప్రకాష్, రంగారావు, మంగరాజు, వినోద్, రమేష్,త్రినాథ్,దేగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు

### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు ఆర్.సీ అక్టోబర్11 ప్రజా జ్యోతి** మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సునీల్‌దత్‌లతో కలిసి లబ్ధిదారులకు మొత్తం రూ.30,03,480 విలువ చేసే చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా ప్రజా పాలన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వివిధ గ్రామాల సర్పంచు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి అక్టోబర్11(ప్రజా జ్యోతి )** పట్టణంలోని ఇటీవల నిర్మించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించారు. స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించాడని, ఉద్యమ నేత, ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని మంత్రి తుమ్మల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి తో పాటు ఆ సంఘ నాయకులు మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

# వాహన పార్కింగ్ సూచనలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేడు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అల్లిపురం వద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 1700 గంటల వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**పార్కింగ్ ఏర్పాట్లు**

పార్కింగ్ ఒకటి ఖమ్మం పట్టణం నుంచి వచ్చే భక్తులు రోడ్డుకు ఎడమవైపున ఏర్పాటు చేసిన పార్కింగ్ ఎ లో తమ వాహనాలను నిలపాలి. పార్కింగ్ మూడు కొదుమూరు, అల్లిపురం వైప నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ 3 లో ఏర్పాట్లు చేయడం జరిగింది. విఐపి పార్కింగ్: వీఐపీ వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయబడింది. రామకృష్ణాపురం వైపు నుంచి వచ్చే వాహనాలు,ఈ మార్గం నుంచి వచ్చే భక్తులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ 4 స్థలంలో నిలపాలి. భక్తులకు ముఖ్య సూచనలు కార్యక్రమానికి విచ్చేసే భక్తులందరూ ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ, తమ వాహనాలను విధిగా కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలపవలసిందిగా కోరుతున్నాము. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారులపై వాహనాలను పార్కింగ్ చేయరాదు. రోడ్లపై వాహనాలను నిలపడం వల్ల ఇతర వాహనదారులకు,భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సహకరించగలరు. భక్తులందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.







## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ కొమ్ము నరసింహారావు దంపతులు.



**ముదిగొండ నవంబర్ 11(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అమ్మవారి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ కొమ్ము నరసింహారావు తన సతీమణి లక్ష్మితో కలిసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని వారు ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం ద్వారా మనసుకు ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. ఆలయ సంప్రదాయాలను కొనసాగిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందించడంలో దేవస్థానం కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా నియోజకవర్గ ఇంచార్జీల నియామకం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒకప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా జిల్లా లోని నియోజక వర్గాల వారీగా ఇన్చార్జిలను నియమించనైనదని ఖమ్మం నియోజక వర్గ ఇంచార్జి గా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,పాలేరు నియోజకవర్గ ఇంచార్జీగా టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి,మధిర నియోజకవర్గ ఇంచార్జిగా శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ ఇంచార్జిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జిగా శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ లను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ఇంచార్జిలు అందరు తక్షణమే నియోజకవర్గం లోని మండలాలలో మండలంను యూనిట్ తీసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

# జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## ఖమ్మం జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి

**బోనకల్, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ బోనకల్ మండల సమితి సమావేశం ఆదివారం తూము ప్రకాశరావు భవన్ రాయన్నపేట గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ఏలూరి పూర్ణచందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగానికి లోబడి స్వతంత్ర సంస్థ ఉండాల్సిన ఎన్నికల సంఘం బిజెపి నేతృత్వంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వారి రాజకీయ ప్రయోజనాలకు ఎన్నికల ప్రధాన అధికారిగా జ్ఞానేష్ కుమార్ ని అడ్డం పెట్టుకొని పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దేశంలో దాదాపు 30 రాష్ట్రాల్లో 13 కోట్ల పైగా ఓట్లను తొలగించి ఓట్ల చోరీకి పాల్పడ్డారని పౌరుల ప్రాథమిక హక్కు పై నరేంద్ర మోడీ ప్రభుత్వం దాడి చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో దొంగ ఓట్లను తొలగింపు పేరుతో రాజ్యాంగాన్ని వారు చేతుల్లో తీసుకొని ఉన్న ఓట్లను తొలగిస్తే కమ్యూనిస్టులు ఊరుకోరని ఓటు చోరీకి పాల్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని, ఇందిరమ్మ ఇల్లు ఏ ప్రభుత్వ పథకాలు అయినా కాంగ్రెస్ జెండా కప్పుకున్న వారికి ఇస్తామని బాహాటంగా చెప్పటం విడ్డూరంగా




ఉందని అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బోనకల్ మండలాన్ని కరువు మండలంగా తక్షణమే ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, బెజవాడ రవిబాబు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బత్తినేని నీరజ, జక్కుల రామారావు, తూము రోషన్ కుమార్ ,మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు ,ఏలూరి రమేష్, బెజవాడ నరేష్ , బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, మరీదు ఈశ్వరమ్మ, యంగల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో చెలరేగి పోతున్న మట్టి మాఫియా

**బోనకల్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మట్టి దందా జోరుగా సాగుతుంది. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ కొందరు మట్టిని తరలించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామ శివారులో కొందరు అనుమతులు లేకుండా ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ మట్టి దందా దారుల వ్యాపారం అధికారుల కనుసనల్లోనే సాగుతున్నట్లు సమాచారం.? ఖాళీ స్థలాలే లక్ష్యంగా పెట్టుకుని అధికారుల కళ్ళుగప్పి రాత్రి పగలు తేడా లేకుండా పెద్ద పెద్ద టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఈ అక్రమ మట్టిని తరలించడానికి మైనింగ్ శాఖ అధికారులు అనుమతులు కూడా తీసుకోకుండా వారి ఇష్టారాజ్యం తో తరలిస్తున్నట్లు మండలంలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టా భూమి, ప్రైవేటు భూమి లో మట్టి తీయడానికి మైనింగ్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి ఉండాలి. ఇవేమీ లేకుండానే లక్ష్మీపురం గుట్టల్లో మట్టి వ్యాపారులు యదేచ్చగా అక్రమ మట్టిని తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై మండలంలో ప్రజల నుండి పలు ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతున్నట్టు మండల ప్రజలు అంటున్నారు. ఈ మట్టి మాఫియా ఆగడాలకు భారీ వాహనాలతో కొత్తగా వేసిన బీటీ రోడ్లు, సీసీ రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ఈ మట్టి మాఫియా టిప్పర్లతో గ్రామాలలో దుమ్ము ధూళితో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారుల కనుసనల్లోనే ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి యదేచ్చగా మట్టిని తరలిస్తున్నట్లు మండల ప్రజలు అంటున్నారు. గత మూడు నాలుగు నెలల నుండి ఈ మట్టి మాఫియా కొనసా గుతున్న సరే మండలంలోని అధికా రులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పై పలు ఆరోపణలు కూడా వస్తున్నాయి. జెసిబిల సహాయంతో మట్టి తవ్వకాలు 20 నుండి 30 అడుగుల లోతు వరకు తీసినట్లు విశ్వసనీయ సమా చారం.? కనీ విని ఎరగని రీతిలో ఈ మట్టి మాఫియా జరుగు తుంటే అధికారులు పట్టించుకోక పోవడంతో మట్టి మాఫియా దారులు చెలరేగిపోతున్నారు. తవ్వేస్తాం - దోచేస్తాం అన్నట్లుగా మట్టి మాఫియా దందా కొనసాగుతుంది. ఇంత జరుగుతున్న అధికారుల మౌనం ఎందుకు ఉంటున్నారు తెలియాలి.?




### మైనింగ్ శాఖ నిఘా ఏది.?

లక్ష్మీపురం గుట్టల్లో ఇంత భారీగా మట్టి తవ్వకాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా కనీసం మైనింగ్ శాఖ అధికారులు గానీ, మండల రెవెన్యూ శాఖ అధికారులు గానీ అటువైపు కన్నెత్తి చూడడం మరిచారు. ప్రభుత్వ, ప్రైవేటు భూముల నుంచి నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తే అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నది. కానీ ఇక్కడ అవేమీ కనిపించడం లేదు. ఈ మట్టి మాఫియాకు అధికారుల అండదండలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది.? మట్టి మాఫియా పై మైనింగ్ శాఖ నిఘ అసలు కనిపించడం లేదు. ఇకనైనా మైనింగ్, మండల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కోరుతున్నారు. ఈ అక్రమ మట్టి దందాకు అధికారులు అడ్డుకట్ట వేస్తారా లేదా చూడాలి.?

## సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో 20 మంది సెక్యూరిటీ గార్డుల నియామకం

**సత్తుపల్లి అక్టోబరు11(ప్రజా జ్యోతి)** సింగరేణి సత్తుపల్లి ఏరియా ప్రభావిత ప్రాంతాల్లో, భద్రతా సిబ్బంది నియామకానికి లక్ష్మీ నరసింహ సెక్యూరిటీ ఏజెన్సీ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. సింగరేణి ఎస్ అండ్ పి.సి శాఖ సమక్షంలో 20 మంది ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించింది. ఈ నియామకాల్లో భూనిర్వాసిత కుటుంబాలకు 50 శాతం, డిపెండెంట్లు, విశ్రాంత ఉద్యోగుల పిల్లలు, స్థానిక అర్హులకు మిగిలిన 50 శాతం అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొంది.

**అర్హతలు...**

పదో తరగతి ఉత్తీర్ణులై, 25 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు కనీసం 5.3 అడుగుల ఎత్తు ఉండాలని, నిర్దేశించిన శారీరక ప్రమాణాలతోపాటు 1.6 కిలోమీటర్ల పరుగు పందెంలో అర్హత సాధించాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

**13, 14 తేదీల్లో దరఖాస్తుల స్వీకరణ..**

అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు పదో తరగతి ధ్రువపత్రం, ఆధార్ కార్డు, భూనిర్వాసితులైతే సంబంధిత ధ్రువపత్రాల అసలు ప్రతులను సమర్పించాలని సూచించారు. ఈ నెల 13, 14 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 17న ఉదయం 6 గంటలకు శారీరక పరీక్షలు నిర్వహించి, అర్హులైన 20 మందిని ఎంపిక చేయనున్నట్లు లక్ష్మీ నరసింహ సెక్యూరిటీ ఏజెన్సీ ప్రతినిధి ప్రకటనలో వెల్లడించారు.

## కూసుమంచి ప్రజల వినతులకు శ్రీనన్న స్పందన!

### ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్ సమస్యలపై అధికారులకు ఆదేశాలు



**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శ్రీనన్న) చొరవ చూపారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించి, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్ సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలని, విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# కూసుమంచి బస్సు కష్టాలు తీర్చండి..

**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల ప్రజలు ఖమ్మం, హైదరాబాద్ నగరాలకు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడబ్ల్యుయంఎఫ్ జిల్లా ఇన్‌చార్జి గుండా ఉపేందర్ రెడ్డి తెలిపారు. ప్రయాణికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కూసుమంచి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. గత వారం రోజులుగా ప్రయాణికుల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేసి, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

**అన్ని బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి**

కూసుమంచి మండల కేంద్రం నుంచి ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు, 4.30 గంటలకు నడిచే ఖమ్మం–హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయాన్నే హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వెళ్లే రోగులు, వైద్య సేవలు పొందాల్సిన వారు, అక్కడ విద్యనభ్యసించే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రద్దు చేసిన సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులన్నీ 24 గంటల పాటు కూసుమంచి మండల కేంద్రం మీదుగా నడిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పెషల్ బస్సుల పేరుతో కొన్ని సర్వీసులను బైపాస్ రోడ్డు మీదుగా నడపడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అన్ని సర్వీసులను కూసుమంచి మీదుగా నడపడంతో పాటు, రాజధాని బస్సులకు కూసుమంచి బైపాస్ రోడ్డులోని ఫ్లైఓవర్ వద్ద స్టాప్ సౌకర్యం కల్పించాలని కోరారు.

**బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి**

కూసుమంచి మండల కేంద్రంలో బస్ స్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.



ముఖ్యంగా విద్యార్థులు, గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండకు, వానకు నిలబడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరంగా బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని, అది సాధ్యంకాని పక్షంలో తాత్కాలికంగా గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పండుగల వేళ అదనపు ఛార్జీలు రద్దు చేయాలి**

పండుగల సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతూ 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయడం పేద ప్రజలకు ఆర్థిక భారంగా మారుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనివల్ల పండుగ సంతోషం దూరమవుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అదనపు ఛార్జీలు లేకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న విధంగా, తెలంగాణలోనూ ప్రత్యేక బస్సులపై అదనపు ఛార్జీలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండా కృష్ణవేణి మహిపాల్, వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, కొక్కిరేణి వెంకన్న, గంజి ఉదయ్ కుమార్, పిట్టల వేణు, అడపా శివ, బద్దం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త..

# పాత కాల్వకు ఈ నెల 14న నీరు విడుదల!

### మంత్రి పొంగులేటి చొరవతో సాగునీటి విడుదలకు నిర్ణయం

### రైతుల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన బజ్జూరి వెంకటరెడ్డి

**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి** పాలేరు పాత కాల్వ ఆయకట్టు రైతులకు శుభవార్త. పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 14వ తేదీన పాత కాల్వకు సాగునీరు విడుదల చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల సాగునీటి సమస్యను కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి, నీటిని విడుదల చేయాలని వివరించారు. దీంతో స్పందించిన మంత్రి



నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. కూసుమంచి, నేలకొండపల్లి మండలాల పరిధిలోని పాత కాల్వ ఆయకట్టులో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండటంతో రైతులకు సాగునీరు అందించాలన్న విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి సుమారు 200 క్యూసెక్కుల నీటిని మూడు రోజుల పాటు విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

**మంత్రి, మండలాధ్యక్షుడికి రైతుల కృతజ్ఞతలు**

రైతుల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి సాగునీటి విడుదలకు కృషి చేసిన బజ్జూరి వెంకటరెడ్డికి ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బజ్జూరి వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రైతుల పంటలను కాపాడేందుకు సాగునీరు అందించాలన్న నిర్ణయం హర్షణీయమన్నారు.

**ఆయకట్టు స్థిరీకరణకు లింక్ కాల్వ**

మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ ద్వారా పాలేరు జలాశయంలోకి మళ్లించేందుకు లింక్ కాల్వ నిర్మాణానికి ప్రభుత్వం రూ.162.54 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుతో పాలేరు పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని మంత్రి వెల్లడించారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ ఇందిరమ్మ ఇల్లు

## తిరుమలాయపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. మహిళా సమాఖ్య భవనం ప్రారంభం





**తిరుమలాయపాలెం, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా విడతలవారీగా అర్హులైన నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నిర్మాణాలు పూర్తయిన భవనాలను ప్రారంభించారు. మండలంలోని తెట్టెలపాడు గ్రామం నుంచి బీరోలు వరకు ఆర్అండ్బీ రహదారిని అనుసంధానిస్తూ రూ.6.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుబ్లేడు గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద కుటుంబాల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యుత్తు, వ్యవసాయం, ఆహార భద్రత, మహిళా సాధికారత, విద్య, గృహ నిర్మాణ రంగాల్లో వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరులో కులం, మతం, రాజకీయాలకు తావు ఉండదని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు, రెండో విడతలో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లతో కలిపి మొత్తం సుమారు ఎనిమిది లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రెండు విడతల్లో సుమారు రూ.40 వేల కోట్లతో నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికి తదుపరి విడతల్లోనూ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.

పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఆహార, ఇతర అవసరాల కోసం డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచినట్లు వెల్లడించారు.

రైతులు పంట సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రానున్న నెలల్లో విద్యుత్తు, నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే సాగులో ఉన్న పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రెండో పంట సాగుకు అవసరమైన నీరు, విద్యుత్తు లభ్యతపై ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులున్నందున రైతులు పరిస్థితులను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నీటి వసతి, విద్యుత్తు లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా రెండో పంట సాగు చేసి నష్టపోవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్అండ్బీ శాఖ పర్యవేక్షక ఇంజినీరు యుగంధర్‌రావు, పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షక ఇంజినీరు వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో శ్రీరామ్, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు సంచాలకుడు భూక్యా శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఏవో సీతారాం రెడ్డి, సర్పంచులు నర్సమ్మ, స్వాతి, సుమన్ రెడ్డి, నర్సమ్మ, స్వాతి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గ్రామ సహాయం నరేష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సామ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ బోడ మంగిలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాం సుందర్ రెడ్డి మాజీ జెడ్పీటిసి బెల్లం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి మోర పాక నాగయ్య నంది పాటి మల్లికార్జున్ వనవాసం నరేందర్ రెడ్డి వోరా వెంకటేశ్వర్లు గండు చంద్రయ్య పూసులూరి సురేష్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్కా.. ఎట్లున్నారమ్మా

**పాలేరు ఆర్.సీ అక్టోబర్11 ప్రజా జ్యోతి :** చేనులో పత్తి ఏరుతున్న వ్యవసాయ కూలీలను చూసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన వాహనాన్ని ఆపారు. కారు దిగి వారి వద్దకు వెళ్లి. 'ఏం అక్కా. ఎట్లున్నరు తల్లి. పనులు ఎట్లా సాగుతున్నాయి. పత్తి దిగుబడి బాగుందా?' అంటూ ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు తెలుసుకుని, ఆర్థిక సాయం అందజేశారు. దసరా పండుగకు కొత్త బట్టలు కొనుక్కోవాలని సూచించారు. ఆదివారం కూసుమంచిలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ముగించుకుని తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు వెళ్తున్న సమయంలో చేగొమ్మ వద్ద ఈ ఆత్మీయ దృశ్యం ఆవిష్కృతమైంది. రోడ్డు పక్కనే ఉన్న పత్తి చేనులో కూలీలు పనిచేస్తుండటాన్ని గమనించిన మంత్రి.. వెంటనే వాహనాన్ని నిలిపి వారి వద్దకు వెళ్లారు. తమ అభిమాన నాయకుడు 'శీనన్న'ను చూసిన కూలీలు సంతోషంతో రోడ్డు మీదకు వచ్చారు. మంత్రి వారితో కరచాలనం చేస్తూ పలకరించి, కాసేపు ముచ్చటించారు. తమను ఆప్యాయంగా పలకరించి ఆర్థిక సాయం అందించిన మంత్రికి మహిళా కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. అధికారిక కార్యక్రమాల మధ్య సామాన్యులతో మమేకమై, వారి కష్టసుఖాలను తెలుసుకున్న మంత్రి ఆప్యాయత అక్కడి వారిని ఆకట్టుకుంది.

పత్తి చేను వద్ద కూలీలతో మంత్రి పొంగులేటి ఆత్మీయ పలకరింపు



# కల్లూరులో కోర్టు ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి

## అతను కలెక్టర్ కార్యాలయం నుంచి ఏసిపి కార్యాలయం వరకు తక్షణమే అందుబాటులోకి తేవాలి

**కల్లూరు, అక్టోబర్ 11 : ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కల్లూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న పట్టణంలో ప్రజలకు మెరుగైన పాలన న్యాయ సేవలు అందించేందుకు ప్రభుత్వ కార్యాలయాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలలో డిమాండ్ వ్యక్తం అవుతుంది. ఇందులో భాగంగా కల్లూరులో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు అగ్నిమాపక కేంద్రం అదనపు కలెక్టర్ కార్యాలయం రెవెన్యూ కోర్ట్ ఏసిపి కార్యాలయం తదితర సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. రెవిన్యూ డివిజన్ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న కల్లూరు లోనే ఆయా కార్యాలయాలను ఏర్పాటు చేస్తే పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సేవలు న్యాయ సేవలు మరింత చేరువతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. చిన్న చిన్న పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం



తగ్గడంతో పాటు సమయం ప్రయాణ ఖర్చులు ఆదాయ అవుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి అవసరమైన కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రజలకు డాక్టర్ జీవి చేసిన సేవలే గుర్తింపు

**రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా గోంగూర వెంకటేశ్వర్లు (జి వి) ఎన్నికల.. రెడ్ క్రాస్ సొసైటీ సేవలను జిల్లా వ్యాప్తంగా విస్తరింప చేయాలి**

**డాక్టర్ జి వి ఆత్మీయ అభినందన సభ లో మాట్లాడిన గ్రామ పెద్దలు .. బోనకల్ గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారాన్ని మర్చిపోలేను**

**రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ( జీవి)**





**బోనకల్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** ప్రపంచవ్యాప్తంగా విపత్కర పరిస్థితుల్లో సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా చైర్మన్ గా, బోనకల్ వాసి, శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు ఎన్నిక కావటం జిల్లాకే గర్వకారణమని బోనకల్ మాజీ జడ్పిటిసి బానోతు కొండ, బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఏబిపిసి జిల్లా పరిశ్రమ శాఖ బాధ్యులు బిపి నాయక్, బోనకల్ సొసైటీ మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, ప్రముఖ అడ్వకేట్ తిరుమలరావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్ అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా గోంగూర వెంకటేశ్వర్లకు బోనకల్ గ్రామస్తులు ఆదివారం రాత్రి బోనకల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోనకల్ గ్రామానికి చెందిన మొర్ల వంశీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సన్మానం సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ... గోంగూర వెంకటేశ్వర్లు సేవలను వారు వివరించారు. గోంగూర వెంకటేశ్వర్లు బోనకల్ గ్రామానికి చెందిన వ్యక్తి కావడం, ఖమ్మం జిల్లా కేంద్రంలో శ్రీరక్ష హాస్పటల్ ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వైద్యుడికినే కాక అనేక సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. జిల్లా ప్రజలకు ఆయన చేసిన సేవలకు గుర్తింపు గానే రెడ్ క్రాస్ సంస్థ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా ప్రజలు ఎన్నుకున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ గురించి చాలామంది ప్రజలకు అవగాహన లేదని దాని గురించి ప్రధానంగా జిల్లా ప్రజలకు గోంగూర వెంకటేశ్వర్లు అవగాహన కల్పించాలని కోరారు. గోంగూర వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో బోనకల్ మండల వ్యాప్తంగా గడ్డి మందు ప్రమాదకరాన్ని వివరిస్తూ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ గడ్డి మందును కూడా నిషేధించింది అన్నారు. వైద్య పరంగానే కాక సామాజిక సేవ కార్యక్రమాలలో కూడా గోంగూర వెంకటేశ్వర్లు అగ్రభాగాన ఉంటున్నారన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా వ్యాప్తంగా మెరుగైన సేవలు అందించి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్రంలో మంచి గుర్తింపు తీసుకురావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...

జిల్లా ప్రజలు సహకారంతోనే తాను రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు. ప్రజల సహకారం లేకుండా ఏమి విజయం సాధించలేమని ఆ విజయంలో బోనకల్ గ్రామ ప్రజల పాత్ర ఎంతో ఉందన్నారు. తనకు బోనకల్ గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారాన్ని తన జీవితంలో మర్చిపోలేని అన్నారు. ముఖ్యంగా నేను పుట్టిన గడ్డ బోనకల్ లో కూడా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసు తప్పకుండా పెడతానని అన్నారు. దానికి గ్రామ ప్రజల సహకారం, ముఖ్యంగా గ్రామపంచాయతీ సహకారం తప్పకుండా అందించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ మాట్లాడుతూ... మీరు బోనకల్ సేవలు అందించడానికి బోనకల్ గ్రామపంచాయతీ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం గోంగూర వెంకటేశ్వర్లను శాలువాలతో గ్రామస్తులు మిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏడుకొండలు, గాంధీ పాదం మధిర కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, బోనకల్ మాజీ సొసైటీ అధ్యక్షులు యార్లగడ్డ చిన్న నరసింహ, సిపిఎం నాయకులు కొంగర గోపి, మొర్ల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, బచ్చు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి వస్తే నాకు పుట్టింటికి వచ్చినట్లు ఉంటాది -మంత్రి తుమ్మల



**వేంసూరు అక్టోబర్ 11 ప్రజాజ్యోతి** సత్తుపల్లి కి వస్తే నాకు పుట్టింటికి వచ్చినట్లు ఉంటాది అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు నా రాజకీయ తొలి మెట్టు అయిన సత్తుపల్లి నియోజకవర్గ అంటే నాకు ఎంతో ఇష్టమని, నాకు ఏ ప్రభుత్వంలో, ఏ అవకాశం వచ్చినా నా మొదటి ప్రాధాన్యత సత్తుపల్లి కి ఇచ్చాను అని మంత్రి తుమ్మల భావోద్వేగంగా మాట్లాడినారు. ఈ జిల్లాలో నేను ఖమ్మంలో ఉన్న, పాలేరులో ఉన్న అవి అత్తగారి ఇల్లు లాగే ఉంటాయని,సత్తుపల్లి వస్తేనే నాకు సంతోషంగా పుట్టినింటికి వచ్చినట్లు ఉంటాదని మంత్రి తుమ్మల తెలిపారు. కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనుల పర్యవేక్షణ కోసం అక్కడ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల సీతారామ ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు.నా గురించి కాదు.. ఎవరు ఈ సీతారామ కాలవలు పూర్తి కాకుండా ఆపుతున్నారు అడ్డపడుతున్నారు మీరు తెలుసుకోవాలని ఎన్ని అడ్డంకులు వచ్చినా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా వేంసూరు, సత్తుపల్లి, దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు సాగునీరు అందిస్తానని మంత్రి తుమ్మల భావోద్వేగంగా తెలిపారు.

## వచ్చే నెలలో కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణపు పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**



**వేంసూరు అక్టోబర్ 11 ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూర్ మండల పరిధిలోని కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి శాసన సభ్యురాలు రాగమయి నాయకులు మట్టా దయానంద్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవశీ చేయాలనే ఆలోచనతో ఉన్నామని, అందుకు అనుగుణంగా పనులు వేగవంతం చేసి ఈ నెల చివరకల్లా ఫ్యాక్టరీ నిర్మాణపు పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల శాసన సభ్యురాలు రాగమయి కీలక ఆదేశాలు జారీ చేశారు